## ఆల్ యూనియన్స్ & అసోసియేషన్స్ ఆఫ్ బి ఎస్ ఎస్ ఎల్ , ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్

సర్క్యులర్ నం.1/2019 తేదీ 2.2.2019

# 2019 ఫిబ్రవరి 18,19,20 మూడు రోజుల సమ్మెని జయప్రదం చేయండి

**ఫిబ్రవరి 11నుండి 15 వరకు వీధి సమావేశాలు, ప్రెస్ కాన్ఫరెన్సులు నిర్వహించండి, అన్ని రాజకీయ పార్టీలను కలిసి మద్దతు కోరండి**

01.02.2019న ఢిల్లీలో జరిగిన ఏయూఏబి సమావేశం, డి ఓ టి మరియు బి ఎస్ ఎన్ ఎల్ అధికారులతో జరిగిన చర్చల పై సమీక్షించింది. మన డిమాండ్స్ పరిష్కారం విషయం లో చెప్పుకోతగిన పురోగతి లేదని నిర్ధారించింది. ఈ పరిస్థితిలో బి ఎస్ ఎన్ ఎల్ పునరుద్ధరణ కి అవసరమయిన మరి కొన్ని డిమాండ్స్ కూడా చేర్చి డి ఓ టి మరియు బి ఎస్ ఎన్ ఎల్ కు సమ్మె నోటీసు నివ్వాలని తీర్మానించింది. సమ్మెకి ముందు ప్రజలను, రాజకీయ పార్టీలను కలిసి మద్దతు కోరేందుకు కార్యక్రమాన్ని నిర్ణయించింది. ఈ ప్రకారమే 1.2.2019 న సమ్మె నోటీసునిచ్చింది. ఈ నోటీసు ప్రకారం బి ఎస్ ఎన్ ఎల్ నాన్-ఎగ్జిక్యూటివ్ లు మరియు ఎగ్జిక్యూటివ్ లు అందరూ 2019 ఫిబ్రవరి 18 నుండి 20 వరకు 3 రోజులు సమ్మె చేయాలి.

<u>డిమాండ్స్</u>

1. 15 శాతం ఫిట్మెంట్ తో మూడవ పే రివిజన్ అమలు చేయాలి
2. బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు చేసిన ప్రతిపాదన ప్రకారం బిఎస్ఎన్ఎల్ కు 4 జి స్పెక్ట్రమ్ కేటాయించాలి.
3. పెన్షన్ రివిజన్ ను పే రివిజన్ తో సంబంధం లేకుండా చేస్తామని మంత్రి గారు ఇచ్చిన హామీని అమలు చేయాలి. బిఎస్ఎన్ఎల్ పెన్షనర్సు కు 1.1.2017 నుండి పెన్షన్ రివిజన్ చేయాలి.
4. ప్రభుత్వ రూల్సు ప్రకారం పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లింపుకు బిఎస్ఎన్ఎల్ ను అనుమతించాలి.
5. 2వ పే రివిజన్ కమిటీ లో వదిలి వేయబడిన సమస్యలను పరిష్కరించాలి.
6. (ఎ) ఇంకేమాత్రం ఆలస్యం చేయకుండా బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు ప్రతిపాదించిన ల్యాండ్ మేనేజిమెంటు పాలసీ ని ఆమోదించాలి.

   (బి) బిఎస్ఎన్ఎల్ ఏర్పడే సందర్భములో కేంద్ర మంత్రివర్గం ఇచ్చిన హామీ ప్రకారం డిఓటి ఆధీనములో వున్న ఆస్తులన్నింటిని బిఎస్ఎన్ఎల్ కు బదిలీ చేయాలి. ఇందుకు అవసరమయిన మ్యూటేషన్ ను వెంటనే చేసి ఆస్తుల బదిలీ కార్యక్రమాన్ని ప్రాసెస్ చేయాలి.

7. (ఎ) బిఎస్ఎన్ఎల్ ఏర్పడే సందర్భములో మంత్రివర్గ ఉపసంఘం చేసిన నిర్ణయం ప్రకారం బిఎస్ఎన్ఎల్ ఆర్థిక పటిష్టత ని గ్యారంటీ చేయాలి.

   (బి) బ్యాంకుల నుండి అప్పు తెచ్చుకునేందుకు బిఎస్ఎన్ఎల్ చేసిన ప్రతిపాదనల కు మద్దతుగా "లెటర్ ఆఫ్ కాన్ఫిడెన్స్" ను ప్రభుత్వము ఇవ్వాలి.

   (సి) బిఎస్ఎన్ఎల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ వేకెన్సీలన్నింటిని వెంటనే భర్తీ చేయాలి.

8. మొబైల్ టవర్స్ నిర్వహణను అవుట్సోర్సింగ్ కు ఇవ్వాలని బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు చేసిన ప్రతిపాదనను రద్దు చేయాలి.

నాన్ ఎగ్జిక్యూటివ్, ఎగ్జిక్యూటివ్ లు అందరూ సమ్మె లో పాల్గొనే విధముగా ప్రచారం జరగాలి. సమ్మె లో పాల్గొనేందుకు ఉద్యోగులను సమీకరించేందుకు మరియు ప్రజల, రాజకీయ పార్టీల మద్దతును విస్తృత స్థాయిలో సాధించేందుకు ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది.

**<u>పోరాట కార్యక్రమం</u>**

- 11-15 ఫిబ్రవరి 2019 ఐదు రోజులు వీధి సమావేశాలు-ప్రజల మద్దతు కోసం విజ్ఞప్తి
- సర్కిల్ మరియు జిల్లా స్థాయిలలో ప్రెస్ మీట్స్
- అన్ని రాజకీయ పార్టీలను కలిసి మన పోరాటానికి మద్దతు కోసం విజ్ఞప్తి
- వివిధ సర్కిల్ స్థాయిలోభారీ సభలు –అఖిల భారత నాయకులు హాజరవుతారు.
- 18,19,20 ఫిబ్రవరి 2019 న మూడు రోజుల సమ్మె.

ఆల్ ఇండియా ఏయూఏబి ఇచ్చిన ఈ పిలుపును మన సర్కిల్ లో జయప్రదముగా అమలు చేయాలని ఏయూఏబి లో వున్న అన్ని యూనియన్ల,అసోసియేషన్ల జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి చేస్తున్నాము.ఇందుకోసం అన్ని జిల్లాలలో వెంటనే జిల్లా ఏయూఏబి సమావేశాలు నిర్వహించి సమైక్యముగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

అభినందనలతో

P. Asokababu
CS BSNLEU
& Convener circle AUAB

[signature]
CS, NFTE, AP-&
Chairman, AUAB.

[signature] 2/2/19
CS AIBSNLEA
AP circle VJ

[signature]
SST SAB
Circle Treasurer
SNEA AP circle

[signature]
(D. VENUGOPALARAO)
C.S. A.I.G.E.T.O.A
AP circle

R. K[signature]
R. K[illegible]
CS ATM. BSNL